# కబ్జాకు గురైన వాటిని తొలగించి పార్కులను రక్షిస్తాం

*** హైడ్రా కమిషనర్ రంగనాథ్**




ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ : పబ్లిక్ పార్క్ లు ఏవైతే కబ్జా జరిగాయో వాటిని వెంటనే తొలగించి రక్షిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. దివ్య నగర్ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం బుద్ధ భవన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధ్యక్షతన, గురించి జరిగిన మీటింగ్ లొ, హైడ్రా టీం బాచి రెడ్డి , మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, నారపల్లి దివ్య నగర్, సుప్రభాత లేఅవుట్, ఏకశిలా లేఅవుట్, బాలాజీ నగర, విజీహెచ్ కాలనీ, కచవని సింగారం, కొర్రెముల గ్రామ ప్రజలు, ఇతర కాలనీ వాసులు, సింగరేణి ప్లాట్ ఓనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యానగర్ , సుప్రభాత వెంచర్స్ అన్నిటిలో గల కాంపౌండ్ గోడలు అన్నియు అక్రమ నిర్మాణాలు అని, ఇవి ఏవి కూడాను గెటెడ్ కమ్యూనిటీ లు కావు అని నిర్ధారణ అయినందున, ఇంతకు మునుపే డిసెంబర్ నెలలో నోటీసు లు ఇచ్చాము కావునా ఈ అన్ని లేఔట్ ల చుట్టూ ఉన్న ప్రహరీ ల ను తొందరలో తొలగిస్తము అని తెలిపారు. లేఔట్ ల ను ఏవైతే కబ్జా చేసి వ్యవసాయం చేస్తున్నారో, అక్కడ ప్లాట్ లె కాకుండా ఇంటర్నల్ & అప్రోచ్ రోడ్లు ,. పార్క్ లు కబ్జా జరిగినట్టుగా గుర్తించామని, తిరిగి యథాతథ స్థితి కి తెస్తము అని తెలిపారు. లేఅవుట్ లో నీ ల్యాండ్ ప్లాట్ లు గా కాకుండా, ప్లాట్ లు & రోడ్డు నీ ఏవిధం గా ఒక ఫార్మింగ్ లాండ్ లాగా ఒక 20గుంటల స్థలం ఎలా ఒక సమోసా రిజిస్టర్ అయ్యిందో తదుపరి పరిశోధన చేస్తాము అని తెలిపారు. గ్రామ పంచాయతీ లేఔట్ ల ను ఇష్టారీతి న మార్చే అధికారం ఒక అసోసియేషన్ కి ఉండదు అని అట్టి మోడీఫైడ్ లేఔట్ లు చెల్లవు అని తెలిపారు. ఒక 40 ఫీట్ల రోడ్డు, ప్రభుత్వ భూమి ఆక్రమణ, ఇంటర్నల్ రోడ్ నీ మెయిన్ రోడ్డు గా మార్చటం గురించి తదుపరి విచారణ జరిపించి చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడతాం అని హామి ఇచ్చారు.

# మేడిపల్లి మండల జర్నలిస్టులకు ఆటల పోటీలు



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ సలహాదారు వీఎస్ఎన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలతో పాటు,ఇతర అంశాలపై వార్తా సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ఇలాంటి ఆటల పోటీలు అప్పుడప్పుడు నిర్వహించడం మంచి పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కల్మూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాము యాదవ్ లతో పాటు క్లబ్ సభ్యులు, పాషా క్రికెట్ అకాడమీ నిర్వహకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో బస్తీ హాస్పిటల్ ను సందర్శించిన కార్పొరేటర్



ప్రజాస్ఫూర్తి, కాప్రా: చర్లపల్లి లో బస్తీ హాస్పిటల్ ను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వసతులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రజాసేవయాలని డాక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధి అంటే పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజాసేవకై పాటుపడాలి

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజా ప్రతినిధి అంటే పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజాసేవకై పాటుపడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ చివరి సర్వసభ్య సమావేశానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకత్వంలో, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంపూర్ణ మద్దతుతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరచామని అన్నారు. పదవీకాలం అనేది తాత్కాలికమని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజల్లో ఉన్నప్పుడే రాజకీయంగా వివిధ స్థాయిలో ఎదగగలమని అన్నారు.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు నుంచి కార్పొరేటర్లుగా పనిచేసి ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న పాలకవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు. రానున్న రోజుల్లో కూడా కార్పొరేషన్ అభివృద్ధికై అందరూ పనిచేయాలన్నారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికై అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సేవల గురించి పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ మంచినీటి కొరతతో అల్లాడిన నిజాంపేట్ కార్పొరేషన్ కు కేసీఆర్ మానస పుత్రిక అయిన "మిషన్ భగీరథ" ద్వారా నీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ మరువలేమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక విజన్ తో పనిచేసే విజనరీ నాయకులు, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని అన్నారు. ఇంట్లో ఎవరైనా కాలం చేస్తే దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇక్కడి నుంచి కూకట్ పల్లి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేది, కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైకుంఠధామాల నిర్మాణంతో ప్రజల కష్టాలను తీర్చిన గొప్ప నాయకులు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సాబేర్ అలి, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు


*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : జనవరి 26 నుంచి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ రాజీవ్ గృహకల్పనందు వార్డు సభ నిర్వహణను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ అనుభవ రాహిత్య తీరుతో తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభల నిర్వహణపై ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రభుత్వం ఇంకెన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటుందని, ప్రజలు ఇంకెన్ని సార్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గత ఆరు నెలలుగా రేషన్ కార్డులను రేపిస్తాం, మాపిస్తాం అంటూ కాలయాపన చేసిన ప్రభుత్వం ఇప్పుడు వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తే గతంలో చేసిన సర్వేల ద్వారా తీసుకున్న సమాచారం, దరఖాస్తులు దేనికి. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ఇప్పుడు ఉన్న జాబితా....తుది జాబితానా, అర్హుల జాబితానా, లేక దరఖాస్తు దారుల జాబితానా అనేది స్పష్టత లేదన్నారు. జనవరి 26న అర్హుల జాబితా ప్రకటిస్తామంటున్న ప్రభుత్వం దరఖాస్తులను తీసుకుంటూ ఇంకా అర్హుల జాబితాను తయారు చేయకుండా ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానంటున్న ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసే కెసిఆర్ కిట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను బంద్ చేసారని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు.

# భార్యను చంపిన నరరూప రాక్షసుడుని కఠినంగా శిక్షించాలి

*** నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా దేశంలోని బాలికలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ వుమెన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి మాట్లాడుతూ మనుషులలో మానవత్వం అంతమైపోతున్నది అనే దానికి ప్రత్యక్షంగా హైదరాబాద్ లోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మహిళను చంపి ముక్కలుగా కోసి వేడి నీళ్లలో ఉడకబెట్టి ఎండబెట్టి పొడిచేసి చెరువులో కలిపిన దుర్మార్గుడు నరరూప రాక్షసుడు యమలోకంలో కంటే కూడా భయంకరంగా భార్యను చంపి హేయమైన చర్యకు పాల్పడిన గురుమూర్తి అనే దుర్మార్గుడ్ని నరరూప రాక్షసుడ్ని కఠినంగా శిక్షించాలని ఎన్కౌంటర్ చేసి సమాజంలో ఒక మెసేజ్ ని ఇవ్వాలని, పోలీసు వారిని నేరస్తుల పట్ల కౌన్సిలింగ్ ఇస్తూ శిక్షలు కఠినంగా పడేటట్లు వారి దర్యాప్తును పటిష్టంగా ఉండాలని,,, విద్యాసంస్థల్లో నెలకి ఒక్కసారైనా చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ ఉండాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎన్ని చట్టాలు వచ్చినా, మానవత్వం లేకుండా ప్రవర్తించటం దారుణమని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం

*** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**





శామీర్ పేట, (ప్రజాస్ఫూర్తి ) : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్ పేట మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని రైతులకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం లాంటి ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. మేడ్చల్ జిల్లాలో 4,104 మంది రైతులకు 28 కోట్ల రుణమాఫీ జరిగింది. ఘట్కేసర్, పూడూరు, దుండిగల్ సహకార సంఘాల ఆడిట్ నేపథ్యంలోని ఇబ్బందులతో త్వరలో మరో 2 వేల మంది రైతులకు రుణమాఫీ అవుతుందన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి ప్రతి ఇల్లు లేని స్థలమున్న, స్థలం లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శామీర్ పేట మండలంలో 550 మంది రైతులకు 4 కోట్ల రుణమాఫీ జరిగిందని, శామీర్ పేట గ్రామంలో 117 మంది రైతులకు 78 లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నాం అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎంపిడిఒ మమతా బాయి తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**- గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఇప్పుడే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు కదిరే పరశురాం గౌడ్, గోపా సభ్యులు శారద దేవి, బండి పరశురాములు, వెంకట గోపాల చారి, సత్యనారాయణ రావు, రాములు నాయక్ తదితరులున్నారు.

# శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మంగాపురం శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు , ఈవో రవీందర్ రెడ్డి తో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గుప్తా, మురళి చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

*** శంషాబాద్ ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన ఎంపీఆర్**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : దావోస్ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం లభించింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, తన అనుచరులతో తరలివెళ్లి శంషాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో రూ. 1,78,950 కోట్ల పెట్టుబడులు సాధించారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి విదేశీ నిధులను రాబట్టడంలో విజయవంతమయ్యారన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. దావోస్ పర్యటనతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా 49,500 ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు.

# హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు

**- ముస్తాబాద్ ఎస్ఐ గణేష్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: హెల్మెట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు జరిగే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ, ధరించని వారికి హెల్మెట్ ధరించాలని సూచిస్తూ పువ్వులను అందజేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడిగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారని, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారని, తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని, ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

*** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ రాజీవ్ గృహకల్ప లో శుక్రవారం నిర్వహించిన ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన వార్డు సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకొని మీకు మేమున్నాం ఇది ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రాని వారికి ఇందిరమ్మ ఇల్లులు , రేషన్ కార్డులు అర్హులైన అందరికీ వస్తాయన్నారు. అందరికీ వచ్చేంతవరకు మళ్లీ మళ్లీ ఇదే ప్రక్రియ జరుగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ ఆర్ తో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీ , పంగా శ్రీనివాసరావు,లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, రామచంద్రనాయక్, పితాని శ్రీనివాసరావు, రాయుడు, సరిత రెడ్డి, నవ్య దేవి, రాణి, ఉషా, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, వరలక్ష్మి, మయూనుద్దీన్ , ప్రశాంత్ రెడ్డి శ్రీనివాసరాజు (మీసాల రాజు) కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్ళు, డివిజన్ అధ్యక్షులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మల్లాపూర్ డివిజన్ లో కౌడన్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ , గౌడ సంఘం భవనం ప్రారంభం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జర్నలిస్టు క్రీడలు ప్రారంభం..

**- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

*** పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి..**





ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రీడో త్సవాలను నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారం భించారు. రెండు రోజులపాటు వివిధ క్రీడాంశాల్లో నిర్వహించే ఆటల పోటీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ము ల మోహన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లతో కలిసి ఆయన లాంచనంగా ప్రారం భించారు. పలు క్రీడాంశాల్లో పేర్లు పెద్ద ఎత్తున నమోదు చేసుకున్న ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా వీడి యో, ఫోటోగ్రాఫర్, డెస్క్ జర్నలిస్టు లు జర్నలిస్టులు ప్రారంభ కార్య క్ర మంలో పాల్గొన్నారు. క్రీడలను ప్రా రంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీని వాస్ రెడ్డి తదితర అతిధులు ఆ క్రీడాంశాలలో పాల్గొనడం ద్వారా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో జర్నలిస్టులకు క్రీడా పోటీ లు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్రతినిత్యం వృత్తిరీత్యా ఒత్తిడిలో మునిగితేలే జర్నలిస్టులకు అడపాదడపా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా ఉల్లాసాన్ని కలిగించి మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు మానసి కోలాసానికి కాకుండా దేహ దారుఢ్యాన్ని కూడా ఉపకరించే అవకాశం ఉన్నందున నల్గొండ ప్రెస్ క్లబ్ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు తామంతా సానుకూల ధోరణితో ఉన్నట్లు, త్వరలోనే అర్హత కలిగిన జర్నలి స్టులందరికీ నల్లగొండ పట్టణంలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ పట్టణ కాంగ్రె స్ అధ్యక్షుడు గుమ్ము ల మోహన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు నల్గొం డ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని క్రీడ లు నిర్వహించడం ఎంతో అభినం దనీయమని వ్యాఖ్యానించారు. జర్నలిజంలో వివిధ రంగాలలో పనిచేసే జర్నలి స్టులందరూ ఈ క్రీడా పోటీల ద్వా రా ఐక్యమత్యం చాటువచ్చని ఆ క్రమంలోనే జర్న లిస్టుల మధ్య సహ జంగా ఉండే చిన్నచిన్న పొరపొచ్చాల వంటివి సమసిపోయే అవకాశం ఉంటుం దని వివరించారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టులంతా ఐకమత్యం గా ఉండి ఇంటి స్థలాలు సాధించు కోవాలని అందుకు తమంత సం పూర్ణమైన సహకారం అందిస్తామని ప్రకటించారు. అదే సందర్భంలో నల్లగొండలో ప్రెస్ క్లబ్ కోసం ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తాత్కాలిక భవనం సమకూర్చడం జరిగిందని, అతి త్వరలో శాశ్వత భవనం కూడా నల్లగొండ ప్రెస్ క్లబ్ సమకూర్చేందుకు తమవంతు ప్రయత్నం కొనసాగిస్తామని, అందు కు జర్నలిస్టులంతా ఐక్యమత్యంతో కొనసాగాల్సిన అవశ్యకత ఉందని సూచించారు. అంతకుముందు నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదే రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపల్లి రవికుమార్ లు మాట్లాడు తూ నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో క్రీడలు ప్రారంభించేందుకు విచ్చే సిన అతిధులకు కృతజ్ఞతలు తెలి యజేశారు. నల్లగొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పడిన 24 గంటల్లోనే తాత్కాలిక భవనంతో పాటు ఫర్ని చర్ కూడా సమకూర్చిన మున్ని పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గు మ్మల మోహన్ రెడ్డిలకు జర్న లిస్టుల తరఫున హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలోనే జర్నలిస్టుల కు హామీ ఇచ్చినందున నల్లగొండ ప్రెస్ క్లబ్ శాశ్వత భవనంతో పాటు జర్నలిస్టులకు ఇంటి స్థలాల విష యంలో సాధ్య మైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కుంభం నర్సిరెడ్డి, నల్ల గొండ జిల్లా జర్నలిస్ట్ యూని యన్ అధ్యక్షుడు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు గుండగోని జయ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు, నల్లగొండ ప్రెస్ క్లబ్ సలహాదారు ఫహీమోద్దీన్, మహిళా ప్రతినిధి మేకల వరుణమ్మ, నల్లగొండ ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపల్లి రవికు మార్, క్రీడల కన్వీనర్ మధు, ఎల క్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంక టరెడ్డి, సల్వాది జానయ్య, వీడి యో జర్నలిస్ట్ అసోసియేషన్ అ ధ్యక్ష, కార్య దర్శులు అల్లి మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాయకు లు కుశలవాచారి, సలీం, మధు, వినోద్, జానీ, కత్తుల యాదగిరి, కత్తుల హరి, సలీం, మధు, వినోద్,పెద్దగోని మధు,ఓ మధు, ముచ్చర్ల విజయ్ శీను, కారింగు, వెంకన్న, ఆకాష్, సందీప్,భాస్కర్, జానీ బాయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు రాకుంటే పోరాటం తప్పదు

*** సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: స్థానిక 25,26వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 25,26 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబితారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు. స్పెషల్ ఆఫీసర్ అలీం వివరణ నిజమైన లబ్ధిదారుల పట్ల ఇందిరా మా ఇల్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రాణి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, పట్టా లేకున్నా కూడా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలు చెప్పి, సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు , గూగుల్ చక్రం, విజయ్ మోహన్, హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.


# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజువయ్యా...



*** విద్యార్థులతో కలిసి నిత్య 'మధ్యాహ్న' భోజనం**

*** సమానత్వ భావాన్ని నింపుతున్న ఉపాధ్యాయుడు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఒకరు ఎక్కువ... మరొకరు తక్కువ కాదు అని పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు తెలియచెప్పేందుకు యూనిఫాం విధానం ఉంది. అందరూ ఒకే విధమైన వస్త్రధారణ వల్ల అందరూ సమానమనే భావన కలుగుతుంది. అయితే అది విద్యార్థుల వరకే కాకుండా అందులో ఉపాధ్యాయులు కూడా భాగమవడం అరుదు. విద్యార్థుల్లో చైతన్యం కలిగించాలనే ఉద్దేశ్యంతో ఒక ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తున్నాడు. వారితోపాటు కూర్చుని తాను ఇంటినుండి తీసుకువచ్చిన క్యారియర్‌లో భోజనం ఆరగిస్తూ, అప్పుడప్పుడూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కూడా రుచి చూస్తూ వారికి మంచి భోజనం అందేవిధంగా చూస్తున్నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం రామవరం నాగయ్య గడ్డలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రాజు. పేరుకు రాజు అయినా... విద్యార్థులతో కలిసి ఆయన నిత్యం మధ్యాహ్నం భోజనం చేయడంపట్ల తల్లిదండ్రులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులపట్ల గౌరవం మరింత పెరుగుతుందని, వారితో మధ్యాహ్నం భోజనం చేస్తూ, ముచ్చటిస్తూ... మంచి చెడు తెలుసుకుంటూ, జీవితంలో పైకి ఎదగడానికి అవసరమైన సూచనలు చేస్తూ 'రాజు'గారు స్ఫూర్తి నింపుతున్నారని తల్లిదండ్రులు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా వారితో కలిసి భోజనం చేయడం వల్ల కూడా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందుతుందని అంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు తోటి ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు సైతం రాజు పాటిస్తున్న విధానాన్ని అభినందిస్తున్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి బోనాల జాతర



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : వివేకానంద నగర్ డివిజన్ పరిధి సుమిత్రానగర్ లోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి బోనాల జాతర శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు మల్లేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మాచర్ల భద్రయ్య, వేణు, చంద్రశేఖర్, శీను, వాసు, వెంకటేశ్వర్లు, విద్య సాగర్, జై, మోహన్ రావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నగేష్ 'గాంధేయవాది'



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: విద్యార్థులకు పాఠాలు చెప్పడమే ఉపాధ్యాయుల విధి అని భావించే వారికి భిన్నంగా విద్యార్థులతో కలిసి అన్ని పనుల్లో వారికి సహకారం అందించే వారిలో ముందుండే ఉపాధ్యాయుడు నగేష్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నగేష్ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, సేవా గుణం, ఇతర అలవాట్ల గురించి చెప్పడమేకాకుండా స్వయంగా పాటిస్తున్నారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి ఉపాధ్యాయుడు నగేష్ స్వయంగా రంగులు వేశారు. గాంధేయవాదం గురించి నిత్యం విద్యార్థులకు తెలియజేస్తూ వారిని ఆ మార్గంలో నడిపించేందుకు నగేష్ కృషి చేస్తున్నారు. అందుకే పాఠశాలలో చదివే విద్యార్థులకు నగేష్ మాస్టార్ అంటే ఎనలేని ఇష్టం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అయిన డాక్టర్ ప్రభు దయాల్ సైతం తొలుత ఉపాధ్యాయుడు నగేష్‌తో కలిసి గాంధీ విగ్రహానికి రంగులు వేశారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

* **మేయర్ కొలను నీలగోపాల్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలగోపాల్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ సాబీర్ అలీ లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప 32,33 డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ఆగం పాండు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాగరాజు యాదవ్, పంగా శ్రీనివాసరావు,లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, రామచంద్రనాయక్, పితాని శ్రీనివాసరావు, రాయుడు, రఘు, హరిబాబు, చిరంజీవి శ్రీనివాసరాజు (మీసాల రాజు), ప్రశాంత్ రెడ్డి ,సరిత రెడ్డి,నవ్య దేవి, రాణి, ఉషా, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, వరలక్ష్మి, మయూనుద్దీన్, రామానాయుడు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గర్వంగా ఉంది

* **ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి**







గచ్చిబౌలి, (ప్రజాస్ఫూర్తి ) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించడం చాలా గర్వంగా ఉందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని వరాహి బ్యాంకేట్ అండ్ కాన్ఫరెన్స్ హాల్లో ఇన్ షాట్ అండ్ ఏవి సొల్యూషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను సమాజంలో మంచి వారిగా తీర్చిదిద్ది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారులు వెంకటయ్య, ఉపాధ్యక్షులు డేనియల్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోసాని బాలరాజు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే నాగరాజు, కోశాధికారి కే పరశురాం గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, మహబూబ్ నగర్ కోశాధికారి వేణుగోపాల్, మెగా రెడ్డి, కోశాధికారి నరేష్, కసిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జోసెఫ్, అమీరుద్దీన్, డాక్టర్ సతీష్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో
# అర్హులకు న్యాయం చేయకుంటే పోరాటమే

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని,గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా జరగలేదని అర్హులను గుర్తించడంలో ప్రభుత్వం వైపు నుండి స్పష్టత లోపించడమే ఇందుకు కారణం అని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న ఇల్లు రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు , రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిభందనలు పేరుతో కుదించే ప్రయత్నం




చేస్తున్నారని ఆరోపించారు.భూమి లేని ప్రతి పేదవాడికి ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఇలా తూతూ మంత్రంగా వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హులకు న్యాయం జరిగే విధంగా సభలు ఉండట్లేదని ఆయన ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది తప్ప ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రణాళిక బద్ధంగా లబ్ధిదారులు ఎంపిక లేదని ఆయన ఆరోపించారు. దరఖాస్తు విధానం పేరుతో కాలయాపన చేయకుండా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో కూడా అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు పెట్టిన దరఖాస్తుకు ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు. అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.




## ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

* **డిఎల్ ఎస్ ఎ సెక్రెటరీ భానుమతి**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఆడపిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆడపిల్లలు లేనిదే సమాజం లేదని డిఎల్ ఎస్ ఎ సెక్రెటరీ భానుమతి అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం టిజిఎస్ డబ్ల్యూ ఆర్ జె సి నవభారత్ లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎల్ ఎస్ ఎ సెక్రెటరీ భానుమతి ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మగవారు కన్న ఆడవారు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జె ఎం స్వర్ణ లత లెనిన మాట్లాడుతూ బాలల హక్కుల, బాల్య వివహాలు, న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు ఐసిడిఎస్ సీడీపీవో లక్ష్మీ ప్రసన్న విద్యార్థులకు బాలిక దినోత్సవ శభాకాంక్షలు తెలిపి బాలల చట్టాలను ,బాలల అక్రమ రవాణా , హెల్ప్ లైన్ నంబర్స్ 181,1098 గురించి తెలియజేశారు. స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మిథిలా మాట్లాడుతు బాలికల విద్య , మహిళా సమానత్వ , మహిళా సాధికారత గురించి అన్ని రంగాలలో బాలికలు ముందు వుండాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్ ఎస్ ఎ సభ్యులు నిరంజన్.ఐసీడీఎస్ సూపర్వైజర్లు రమాదేవి, దీప, సుధతి, కవిత. మాధవి,రత్న కుమారి,అశోక మాలతి., సిడబ్ల్యుసి మెంబర్ సాధిక్ పాషా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి వారి సిబ్బంది మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సంతోష రూప ,జెండర్ స్పెషలిస్ట్ జహేద, సాహితి, ఎస్ ఎఫ్ ఎల్ స్వాతి, అకౌంటెంట్ ప్రియాంక, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ శుభ శ్రీ, రాజమని, సునీత, శారద, వెంకట లక్ష్మీ, పాఠశాల ఉపాద్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష

* **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఉన్న డివైడర్ పై మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని, అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి వాటిని కాపాడాలని అన్నారు. ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా, అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మన భావితరాల బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని



వారికి బహుమతిగా అందించాలని తెలియచేసారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం తో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, రవీందర్, యుబిడి సూపర్ వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అన్ని సేవలు అందాలి



* **జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. టి. రఘునాథ్ స్వామి**

మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అన్ని సేవలు అందాలని మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. టి. రఘునాథ్ స్వామి అన్నారు. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా , మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ దవాఖానలోని వైద్య అధికారులతో, అంతాయిపల్లిలోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య అధికారి కార్యక్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో బస్తీ దవాఖానాల రోజు వారీ ఔట్ పేషెంట్ లెక్క, ప్రస్తుతం ఉన్న హైపర్‌టెన్షన్ , డయాబెటిస్ మెల్లిటస్ కేసుల సంఖ్య. ఫాలోఅప్ కేసుల సంఖ్య, బస్తీ దవాఖాన లో పరీక్షించిన నమూనాల సేకరణల సంఖ్య. టీ హబ్‌కు పంపిన నమూనాల సంఖ్య, మందుల నిలువలు వివరాలను , ఈసీజీ యంత్రాలు, వైద్యాధికారుల పనితీరు, సమస్య పాలన తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభా రాణి, మల్కాజిగిరి డివిజన్‌ల ఉప జిల్లా వైద్య , ఆరోగ్య అధికారులు, జిల్లా కార్యక్రమ అధికారులు, డాక్టర్ శ్రీదేవి, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం డాక్టర్ గీతా ప్రసాద్, ఏఎఎం డాక్టర్ పద్మావతి, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ మినీ హబ్స్ ఏపిఓ, ఎన్సీడీ డా. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీఆర్ పాఠశాలలో ఘనంగా వెజిటేబుల్ డే



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని టివిఆర్ సత్యవాణి విద్యానికేతన్ " ఎస్ఆర్ నాయక్ నగర్ స్కూల్ లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో వెజిటేబుల్ డే "ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయలను చిన్నారులు వేషధారణతో వాటి ప్రత్యేకతలను వివరిస్తూ ఏ కూరగాయలలో ఎటువంటి విటమిన్స్ ప్రోటీన్స్ ఉంటాయో తెలుపుతూ నర్సరీ, ఎల్కెజీ, యుకెజీ చిన్నారులు చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ టీ.అరుణ కుమారి మాట్లాడుతూ రైతుకు ప్రకృతి సహకరించి కూరగాయలు పండిస్తే అవి మనకు మానవ జీవనానికి అత్యంత ముఖ్యమైనటువంటి శక్తి ఇచ్చే ఔషధాలు కూరగాయలు అని అన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులకు మంచి పోషక ఆహారంగా అందించాలన్నారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి.కోటి రెడ్డి, టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణ రెడ్డి లు పాల్గొని అభినందించారు. విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ డి వంటి వెజిటేబుల్స్ ని తల్లిదండ్రులకు తెలిసే విధంగా కూరగాయలను చిన్నారులు ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోషక ఆహార విలువలు తెలియజేయడం మా చిన్నారులు శారీర దృఢత్వం మానసిక దృఢత్వం వంటి అన్ని పోషక విలువలతో వాళ్ళు ఎదుగుతారని ఎదిగేలా తల్లిదండ్రులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి బోనాల జాతర



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : వివేకానంద నగర్ డివిజన్ పరిధి సుమిత్రానగర్ లోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి బోనాల జాతర శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు మల్లేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మాచర్ల భద్రయ్య, వేణు, చంద్రశేఖర్, శీను, వాసు, వెంకటేశ్వర్లు, విద్య సాగర్, జై, మోహన్ రావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారాసకు గుడ్‌బై చెప్పనున్న కరీంనగర్ మేయర్ సునీల్‌రావు



కరీంనగర్: కరీంనగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ రాజకీయం మారుతోంది. నగర మేయర్, భారాస నేత సునీల్ రావు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సమక్షంలో భాజపాలో చేరనున్నట్టు ప్రకటించారు. కరీంనగర్‌లోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 10 మంది కార్పొరేటర్లు కూడా భాజపాలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది.

